క్లుప్తంగా

నేడు వలంటీర్లు, కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం

అడ్డతీగల: మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం 9.30 గంటలకు రాజవొమ్మంగి, అడ్డతీగల, వై.రామవరం మండలాల గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్ల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటుచేయనున్నట్టు సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి హాజరవుతారన్నారు. కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే చేతులమీదగా లబ్ధిదారులకు అందజేస్తారన్నారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైస్ ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొవాలని పిలుపునిచ్చారు.

సీలేరులో ఆధార్ కేంద్రం


సీలేరులోని ఆధార్ కేంద్రంలో సేవలందిస్తున్న సిబ్బంది

సీలేరు: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సమస్యలు పరిష్కారం దిశగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చర్యలు తీసుకున్నారు. సీలేరు గ్రామ సచివాలయం పరిధిలోని ఇటీవలే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆధార్ కేంద్రం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆమె దృష్టికి ప్రజలు తీసుకురావడంతో వెంటనే స్పందించి జీకేవీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావుకు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో సీలేరు గ్రామ సచివాలయం మంగళవారం నుంచి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసి, ఆధార్ సేవలను అందిస్తున్నారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చొరవపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ సేవలపై కార్యదర్శి శ్రీనివాస్ స్థానికులకు అవగాహన కల్పించారు.

కూలిన పీహెచ్‌సీ ప్రహరీ



అనంతగిరి: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ప్రహరీ ఆకస్మాత్తుగా నెలకూలింది. నాడు-నేడులో భాగంగా పీహెచ్‌సీ మరమ్మతు పను లు చేపట్టారు. ఇందులో భాగంగా గోడకు సిమెంట్‌తో ప్లాస్టింగ్ చేసి రంగులు వేశారు. పీహెచ్‌సీ వద్ద మొక్కలు నాటేందుకు మట్టివేయడంతో ప్రహరీ నెలకూలినట్టు స్థానికులు చెప్పారు. ఆ సమయంలోని అటువైపుగా రోగులు రాకపోవడంతో పెనూ ప్రమాదమే తప్పిందన్నారు.

వైద్యాధికారుల నియామకం

చింతపల్లి: స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఇద్దరు వైద్యాధికారులు మంగళవారం బాధ్యతలు చేపట్టారని డిప్యూటీ సివిల్ సర్జన్ కీర్తి ఆదిత్య తెలిపారు. రోగులకు మరింత మెరుగైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు.

జైపాల్ సింగ్ సేవలు మరువలేనివి

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో గిరిజన షెడ్యూల్ రూప శిల్పి జైపాల్ సింగ్ ముండా జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ఇంజినీరింగ్ అధికారి, దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాణిక్యం, హెచ్‌ఎం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి


మహిళలకు రుణాలపై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శ్రీనివాసరావు

కొయ్యూరు: స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం శ్రీనివాసరావు చెప్పారు. బూదరాళ్ల పంచాయతీ కొత్తూరులో డ్వాక్రా సంఘ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన అన్ని డ్వాకా సంఘ గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు.

ప్రతీ ఒక్కరూ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు.

గిరి గ్రామాల్లో సంక్రాంతి శోభ


గ్రామాల్లో గంగిరెద్దుల సందడి


అనంతగిరిలోని గంగిరెద్దుల వాళ్లకు కానుకలు సమర్పిస్తున్న గ్రామస్తులు

అనంతగిరి: భోగభాగ్యాల భోగి.. సంప్రదాయాల సంక్రాంతి.. కష్టాలను తీర్చే కనుమ పండగల సమీపిస్తున్న నేపథ్యంలోని ప్రజలు సంప్రదాయలకు పెద్దపీట వేసేందుకు సిద్ధమవుతున్నారు. అల్లూరి జిల్లా ఏజెన్సీలోని సంక్రాంతి శోభ ముందే వచ్చింది. ఏ గ్రామంలోని చూసిన పండగ వాతావరణం నెలకొంది. మండలంలోని సంక్రాంతి పండగా సమీపిస్తున్న నేపథ్యంలోని గ్రామాల్లో ఇంటింటా హరిదాసు కీర్తనల, మరోవైపు జంగమదేవరలు, బుడబుక్కలదొరలు తిరుగుతూ పెద్దలను కీర్తిస్తుంటారు. చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ

హరిదాసు కీర్తనలతో పండగ వాతావరణం

తిరిగి డోలు సన్నాయి వాయిద్యాలతో, పండగ గీతాలు ఆలపించి, నృత్యాలు చేస్తారు. ఉపాధి పనులు నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వారంతా స్వగ్రామాలకు చేరుతుండడంతో పల్లెలకు పండగ వాతావరణంతో కళకళలాడుతున్నాయి. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండగలను ఆనందంగా జరుపుకునేందుకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేయడంలోని ఇంటిల్లపాది నిమగ్నమైయ్యారు. దీంతో దుకాణాలు అన్ని కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా సంక్రాంతి పండగను రైతులు ఘనంగా నిర్వహిస్తారు. రైతులకు పంటచేతికి వచ్చిన ఆనందంలోని ఈ పండగను జరుపుకుంటారు. గిరిజన గ్రామాల్లో నెల రోజులు ముందు నుంచే ప్రతి ఇంట ముంగిట రంగులు ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరిస్తారు. గిరిజన ప్రాంతంలోని పండగా శోభ నెలకొంది.

నెలరోజుల పాటు

సంక్రాంతి పండగ నెల రోజులు ముందు నుంచే మైదాన ప్రాంతాల నుంచి గంగిరెద్దులను హరిదాసులు తీసుకొచ్చి సందడి చేస్తారు. అనంతగిరి, అరకులోయ, డుంబ్రిగుడ, కించుమండ, పాడేరు తదితర ప్రాంతాల్లో కాలినటడన సాగుతుంటారు. నెలరోజులు పాటుగా హరిదాస్‌లు కీర్తనలు గిరిజన ప్రాంతమంతా మార్మోగుతుంటాయి. మన్యానికి ముందుగానే సంక్రాంతి శోభ సంతరించుకుంది.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న పంచాయతీ పాలకవర్గం సభ్యులు

అరకులోయ రూరల్: ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పెట్టేలి దాసుబాబు, ఎంపీటీసీ సభ్యుడు భీమరాజు కోరారు. పట్టణంలోని ప్లాస్టిక్ నిషేధంపై వ్యాపారులకు, స్థానికులకు మంగళవారం అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ పాలిథిన్, ప్లాస్టిక్‌తో పర్యావరణానికి నష్టం కలుగుతుందన్నారు. పాలిథిన్ కవర్లకు బదులు గుడ్డ సంచులు వినియోగించాలన్నారు. వార్డు సభ్యులు కిరణ్‌కుమార్, త్రినాథ్, చందుపాడి, సీమోన్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మహిళ సావిత్రి బాయి పూలే


అరకులోయలో సావిత్రి బాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాలేజీ సిబ్బంది


అనంతగిరిలోని బాలికల-2 పాఠశాలలో నిర్వహిస్తున్న సావిత్రి బాయి పూలే జయంతి

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా సావిత్రి బాయి పూలే జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళ విద్యా ప్రదాత సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా ఆమె విశేష సేవలందించారన్నారు. ఆమె ఉపాధ్యాయినిగా పనిచేస్తూ పీడిత ప్రజలు, ముఖ్యంగా స్త్రీ విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రి కళాశాలలో ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల-2 పాఠశాలలోని హెచ్‌ఎం మంగ ఆధ్వర్యంలోని జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2లో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం పల్లవి, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం పి.రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: రింతాడ గిరిజ సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో జరిగిన వేడుకలో మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: లబ్బర్తి ఎంపీపీ పాఠశాలలో జరిగిన వేడుకలో సూర్యనారాయణ, రాజబాబు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం : స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమబాలికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం జాన్సీ హేన్సన్, యూటీఎఫ్ మహిళా నాయకులు నాగమణి, లక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ముంచంగిపుట్టులో సావిత్రి బాయి పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


రింతాడలో కేక్ కట్ చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యాయులు


సావిత్రి బాయి పూలే చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న టీచర్లు


గంగవరంలోని కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆదివాసీలకు న్యాయం చేయాలి

చింతూరు: మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోడె శ్రీను మాట్లాడుతూ ఇతర కులాలను ఆదివాసీ కులాల్లో కలపడం వల్ల ఆది వాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జీవో నంబర్-52ను రద్దు చేసి, ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. రాజు, కోటేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ హమాలీల సమ్మె నోటీసు

గూడెంకొత్తవీధి: జీసీసీ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీలు బుధవారం నుంచి సమ్మెలో పాల్గొని విధులను బహిష్కరిస్తున్నట్టు ఆ సంఘం నాయకులు ప్రసాద్, సోమరాజు, రాజుబాబు తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూలీ రేట్లు పెంచకపోవడంతో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సమ్మె చేస్తున్నట్టు పేర్కొన్నారు.

గ్రామసభలతో సమస్యల పరిష్కారం


పింఛన్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ నూకరాజు తదితరులు

కొయ్యూరు: చిట్టింపాడులో సర్పంచ్ నూకాలమ్మ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామసభలో జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు మాట్లాడుతూ గ్రామసభల ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు.

డౌనూరు ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, సర్పంచ్, స్థానికులతో కలిసి పింఛన్ల పంపిణీ చేశారు.

సీలేరు: గూడెం మండలంలోని గుమ్మిరేవుల పంచాయతీలో సర్పంచ్ కమలమ్మ అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీలోని నూతనంగా మంజూరైన 23 మందికి పింఛన్లను పంపిణీ చేశారు.

సెల్ టవర్ నిర్మాణానికి శంకుస్థాపన

సీలేరు: గుమ్మిరేవుల పంచాయతీ మాదిగమల్లు గ్రామంలో ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులకు ఇండస్ మేనేజర్ ఎస్.జి.ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. పోలీసులు, వీఆర్వో గంగమ్మ పాల్గొన్నారు.

చౌడుపల్లిలో భూ రీసర్వే

చింతపల్లిరూరల్: మండలంలో భూ రీసర్వేను వేగవంతం చేశామని తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. చౌడుపల్లి పంచాయతీలో మంగళవారం భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు.17 పంచాయతీల్లో 51,620 ఎకరాల్లో రీ సర్వే చేపట్టామన్నారు. వీఆర్వో సావిత్రి, ఆర్ఐ కృష్ణమూర్తి , సర్వేయర్లు మంజులా, శేఖర్, శివ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం


గిరిజనులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు రూరల్: పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని పాడేరు ఎమ్మె ల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని ఇరడాపల్లి గ్రామ సచివాలయం పరిధి ఈ.కొత్తూరు, సంతగండు, రాయిగెడ్డ, లాడాపుట్టు, బొక్కెళ్ల గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్తులకు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో 221 గడపలను ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. సక్రమంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎంతో మేలు జరుగుతోందని లబ్ధిదారులు ఎమ్మెల్యే ఎదుట సంతోషాన్ని వ్యక్తం చేశారు. పథకాలు పొందని లబ్ధిదారులు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. లబ్ధిదారులకు చెంతనే పథకాలు అందించడం హర్షణీయమన్నారు. గ్రామాల్లో సమస్యల ను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. మన్యంలో మరింత అభివృద్ధి మరిన్ని సంక్షేమ పథకాలు పొందేందుకు సుపరిపాలన అందిస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేసేందుకు అందరూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వా లని కోరారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే సమీపంలోని గ్రామ సచివాలయాల్లో సిబ్బందిని కలిసి దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. సర్పంచ్ గల్లెలి అశ్విజ, ఎంపీటీసీలు ఎం.సుబ్బమ్మ, పి.రాజేశ్వరి, ఎస్.చిట్టమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్. రాంబాబు, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, సర్పంచ్‌లు ఎస్.లక్ష్మణరావు, వి.రాంబాబు, ఎల్.పార్వతమ్మ, జి.నీలకంఠం, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ సరస్వతి, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.సూరిబాబు, మాజీ ఎంపీపీ ఎస్.మంగ్లన్నదొర, నాయకులు లింగమూర్తి, సత్యనారాయణ, బాబుల్‌నాయుడు, రామలింగం, కోటిబాబు, సత్యవతి, సుశీల, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకుల పంపిణీ

ఎటపాక: గన్నేరుకొయ్యపాడులో పేదలకు గూంజ్ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. గ్రామంలో శ్రమదానంతో మురుగు కాలువను తవ్విన గ్రామస్తులను సంస్థ కో-ఆర్డినేటర్ వెంకటేష్ ప్రశంసించి సరకులు అందజేవారు. సర్పంచ్ శివకనకరాజు, వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు, బుల్లబ్బాయి, శ్రీను తదితరులున్నారు.

దివ్యాంగులకు పింఛన్లు


దివ్యాంగులకు పింఛన్ అందజేస్తున్న ఎస్ఐ అప్పలసూరి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి: జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్‌శివకిషోర్ ఆధ్వర్యంలో గతేడాది నవంబరు నెలలో నిర్వహించిన సదరం శిబిరంలో అర్హత ధ్రువపత్రాలు పొందిన దివ్యాంగులకు ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేసిందని ఎస్ఐ అప్పలసూరి అన్నారు. ఇందులో భాగంగా 43 మందికి ప్రభుత్వం దివ్యాంగ పింఛన్లు కింద నెలకు రూ.3000 మంజూరు చేసింది. దీంతో ఆయా లబ్ధిదారులకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావుతో కలిసి ఎస్ఐ పింఛన్లు పంపిణీ చేశారు.

ముగిసిన ఏకాహం


ఏకాహంలో పాల్గొన్న భక్తులు

అడ్డతీగల: ముక్కోటి ఏకాదశి పర్వదినాన అడ్డతీగలలోని పాత రామాలయంలో చేపట్టే ఏకాహం సోమవారం ఉదయం 6 గంటలకు ఆరంభమై 24 గంటల పాటు నిరాఘటంగా సాగి మంగళవారం ఉదయం 6 గంటలకు ముగిసింది. సోమవారం వేకువజామున సీతారాములను దర్శించుకున్న భక్తులు స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు పలువురు భక్తులు కలిసి విరామం లేకుండా 24 గంటల పాటు భక్తి గీతాలు ఆలపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి వితరణ


ఆలయ అర్చకుడికి విరాళాన్ని అందజేస్తున్న దాత కుటుంబసభ్యులు

సాక్షి, పాడేరు: స్థానిక ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప విగ్రహంతో కూడిన మండపం నిర్మాణానికి విరాళాలను ఆలయ కమిటీ సేకరిస్తోంది. ఇందులో భాగంగా పాతబస్టాండ్‌కు చెందిన కాంట్రాక్టర్ సాధనాల గోపి నాయుడు, ఈశ్వరమ్మ దంపతులు రూ.20వేలను సోమవారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకుడు రామంనకు అందజేశారు. ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, కమిటీ ప్రతినిధులున్నారు.

వెల్లివిరిసిన ఆనందం

- వాడవాడలా కొత్త పింఛన్ల పంపిణీ
- పింఛన్ నగదు పెంపుపై సర్వత్రా హర్షాతిరేకం


భీంపోల్ పంచాయతీ కేంద్రంలోని కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ అశోక్


కొర్రా పంచాయతీలో వృద్ధులకు పింఛన్లు పంపిణి చేస్తున్న ఎంపీటీసీ విజయ


మట్టుజోరులో కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కూడా రాజుబాబు


చింతపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి


చెరకుంపాలెంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది

అనంతగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పింఛన్ సొమ్ము పెంచడంతో ఆనందం వెల్లివిరిస్తోంది. అవ్వా, తాతలు, పేదల ముఖాల్లో చిరునవ్వులు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం పెంచిన పింఛన్ సొమ్ము పంపిణీ కార్యక్రమం మంగళవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ దేశంలో మరెక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పింఛన్ సొమ్మును పెంచి అర్హులందరికీ పంపిణీ చేయడం చరిత్రాత్మకమన్నారు. పేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతగిరిలో భీంపోల్ పంచాయతీలో కొత్తగా మంజూరైన 23 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు అశోక్, మాజీ సర్పంచ్ చిన్నయ్య, కార్యదర్శి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: కొర్రా పంచాయతీలో ఎంపీటీసీ సభ్యుడు విజయ, అరమ పంచాయతీలో మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు శాంతి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిరంజీవి, గణపతి, బాలరాజు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని మట్టుజోరు పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పింఛన్లను ఎంపీపీ కూడా రాజుబాబు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. గ్రామంలో విస్తృతంగా అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్ సీదరి సొంబును అభినందించి, శాలువాతో సత్కరించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కొత్త పింఛన్లను ఎంపీపీ కోరాబు అనూషాదేవి పంపిణీ చేశారు. అనంతరం పింఛన్ల పెంపునకు సంబంధించిన వారోత్సవాల క్యాలెండర్లు విడుదల చేశారు. లంబసింగి నుంచి చింతపల్లి వరకు రోడ్డు మార్గంలో పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటసీ పోతురాజు బాలయ్య కోరారు. స్థానిక డీఎఫ్‌వో సూర్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఆయన స్పందించి దృష్టి సారిస్తామన్నారు. ఎంపీడీవో లాలం సీతయ్య, ఈవోపీఆర్డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: చీడిపాలెంలో సర్పంచ్ నత్తూరి సోమన్నదొర మంగళవారం పింఛన్లను పంపిణీ చేశారు.

రాజవొమ్మంగి: మండలవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ 91.12 శాతం పూర్తయినట్టు ఎంపీడీఓ బాపన్నదొర తెలిపారు. చెరకుంపాలెంలో సాంకేతిక కారణాల వల్ల నిలచిన పింఛన్లను తిరిగి 3వ తేదీ, మంగళవారం పంపిణీ చేశామని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాంప్రసాద్, నాయకులు దుర్గాప్రసాద్, వెంకట్రావు పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ


ట్యాబ్‌లతో విద్యార్థులు, చిత్రంలో ఎంఈవో నాగభూషణం, హెచ్‌ఎం ప్రదీప్

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబ్‌లను ఎంఈవో కె.నాగభూషణం, హెచ్‌ఎం ప్రదీప్ మంగళవారం అందజేశారు. ప్రభుత్వ సదుపాయాలను గిరిజన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలనికోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.